RNI:TS-28-0030298

తెలంగాణ

డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 251 ఆదివారం, సెప్టెంబర్ 27, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

పక్కాప్లాన్‌తో ప్రశాంతంగా గణపతుల

నిమజ్జన ప్రక్రియ



హైదరాబాద్, సెప్టెంబర్ 26 : గణనాథుల విగ్ర హాల నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా కొనసా గిందని హైదరాబాద్ సీపీ సజ్జనార్ వ్యాఖ్యా నించారు. నిమజ్జనం ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. మరో గంటలో నిమ జ్జనం ప్రక్రియ పూర్తి అవుతోందని భావిస్తు న్నామని పేర్కొన్నారు. తెలుగు తల్లి ఫ్లైఓవర్, బషీర్‌భాగ్ ఫ్లై ఓవర్లను ఇప్పటికే సామాన్య వాహనదారుల కోసం అందుబాటు లోకి తీసుకువచ్చామని వెల్లడించారు.అందువల్లే నిమజ్జన ప్రక్రియ ఆలస్యం..ఈసారి టస్కర్లు, లారీలు అక్కడక్కడా బ్రేక్ డౌన్ అయ్యాయని సీపీ సజ్జనార్ వివరించారు. గణేశ్ విగ్రహాలు మండపాల నుంచి ఆలస్యంగా బయలుదేరా యని చెప్పుకొచ్చారు. అందువల్లే నిమజ్జన ప్రక్రి య ఆలస్యం అవుతోందని అన్నారు. ప్రస్తుతం నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగు తోందని చెప్పారు. మరో 150 వినాయకుల విగ్రహాలు నిమజ్జనం అవుతాయని భావిస్తున్నా మని అన్నారు. బషీర్‌భాగ్ లిబర్టీ వద్ద ట్రాఫిక్ సమస్యను గుర్తించామని చెప్పారు. తమ సిబ్బంది ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారని వెల్లడిం చారు.గత రెండు నెలల నుంచి ఓ ప్లాన్‌తో పనిచేశాం..ఈరోజు ట్యాంక్‌బండ్ దగ్గర వెహికల్ బ్రేక్ డౌన్ అయిందని సజ్జనార్ చెప్పా రు. గత రెండు నెలల నుంచి ఓ ప్లాన్‌తో పోలీ సులు నిమజ్జన ప్రక్రియం కోసం పనిచేశారని అన్నారు. గణేశ్ ఉత్సవ కమిటీల ఆర్గనైజేషన్‌తో మాట్లాడి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడంతో ప్రశాంతంగా నిమజ్జనం ప్రక్రియ పూర్తి అవుతోందని అన్నారు. లంబోదరుడి నిమజ్జనాలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన హైదరాబాద్ పోలీస్ సిబ్బందిని పేరుపేరునా సీపీ సజ్జనార్ అభినందించారు.

‘కాంగ్రెస్ లక్ష్యమేంటో బయటపడింది’..

రేవంత్ ‘గాంధీ పరివార్’పై బీజేపీ ఫైర్

- రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ విమర్శలు
- కాంగ్రెస్ లక్ష్యం గాంధీ కుటుంబాన్ని అధికారంలోకి తేవడమేనని ఆరోపణ
- రేవంత్ వ్యాఖ్యల వీడియోను ‘ఎక్స్’లో పంచుకున్న భండారీ
- ఎమర్జెన్సీ, 1984 అల్లర్ల వంటి అంశాల ప్రస్తావన
- నిలంబూర్‌లో బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డు అందుకుంటూ రేవంత్ వ్యాఖ్యలు



హైదరాబాద్:తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన ‘గాంధీ పరివార్-సంఘ్ పరివార్’ వ్యాఖ్యలు రాజకీయంగా చర్చకు దారితీశాయి. కేరళలోని నిలంబూర్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు కోసం జరుగుతున్న రాజకీయ పోరు ఈ రెండు పరివార్ల మధ్యేనని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ స్పందించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను భండారీ సోషల్ మీడియా వేదిక ‘ఎక్స్’లో పంచుకున్నారు. రేవంత్ ‘గాంధీ పరివార్’ కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు.‘కాంగ్రెస్ లక్ష్యం అదే’ అంటూ ఆరోపణరేవంత్ వ్యాఖ్యలు కాంగ్రెస్ రాజకీయ లక్ష్యాన్ని బయటపెట్టాయని భండారీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రధాన ఉద్దేశం గాంధీ కుటుంబాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావడమేనని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘం, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం వంటి అంశాల కంటే కుటుంబ రాజకీయాలకే కాంగ్రెస్ ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు.గాంధీ-వాద్రా కుటుంబ పాలన అంటూ విమర్శలు గుప్పించిన భండారీ పలు చారిత్రక, రాజకీయ అంశాలను ప్రస్తావించారు. ఎమర్జెన్సీ, 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లు, 26/11 ముంబయి ఉగ్రదాడుల సమయంలో భారత స్పందన వంటి అంశాలను ఆయన గుర్తుచేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం, దేశ ఆర్థిక పరిస్థితి, పేదరికం వంటి అంశాలపైనా వ్యాఖ్యలు చేశారు.అసలు రేవంత్ ఏం అన్నారు‘గాంధీ పరివార్’, ‘సంఘ్ పరివార్’ మధ్య పోరు జరుగుతోందని అన్నారు. గాంధీ కుటుంబానికి చెందిన పలువురు దేశం కోసం త్యాగాలు చేశారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడటమే తనకు మిగిలిన రాజకీయ లక్ష్యమని కూడా చెప్పారు.

ఖైరతాబాద్ లో పోటీ చేస్తాం నా ఫాంహౌస్

కబ్జా భూమి కాదు



హైదరాబాద్:

ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో తాము నిలవబోతున్నట్లు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్ప ష్టం చేశారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ తరఫున అధికారికంగా అభ్యర్థిని బరిలోకి దించనున్నట్లు ఆమె ప్రకటించారు. ఇదే సమయంలో ఫిరా యింపు రాజకీయాలపై మండిపడిన ఆమె... ఒక పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచి, వేరే పార్టీలోకి వెళ్లి ఎంపీగా పోటీ చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని దానం నాగేందర్ తీరును పరోక్షంగా తప్పుబట్టారు. ఇక కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణపై స్పందిస్తూ... కేవలం క్లరికల్ తప్పుల పేరుతో బీజేపీని ప్రసన్నం చేసుకునేలా ఈ కుట్ర జరుగుతోందన్న చర్చ ప్రజల్లో నడుస్తో ందని ఆమె ఆరోపించారు.ఆదిలాబాద్ రిమ్స్‌లో వరుసగా చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలు గాడితప్పుతున్నాయని, ప్రభుత్వం వాటిని తక్షణమే చక్కదిద్దాలని డిమాండ్ చేశారు. నిమ్స్, నీలోఫర్ వంటి పెద్ద ఆసుపత్రులలో మంత్రులు స్వయంగా ఫోన్ చేసినా బెడ్లు దొర కని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. కాం గ్రెస్ ప్రభుత్వం సుమారు 11 రకాల ఆరోగ్య పథకాలకు కనీస బడ్జెట్ కేటాయించలేదని, ఆరోగ్యశ్రీ బకాయిలను కూడా ఇప్పటివరకు ఓట్లు తొలగిస్తున్నారనే విమర్శ లున్నాయని, విడుదల చేయలేదని దుయ్యబట్టారు.

కాంగ్రెస్ పాలనపై

ప్రజల్లో అసంతృప్తి



హైదరాబాద్:సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ ‘నిజాయతీ గల మోసగాడు’ అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నా రని అన్నారు.తెలంగాణ భవన్‌లో శనివారం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. సత్తూరి యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు.కేసీఆర్ ప్రజల తీర్పును గౌరవించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారని కేటీఆర్ అన్నారు. మూడేళ్లుగా కేసీఆర్ ప్రజల్లోకి రాకపోయినా గల్లీ గల్లీలో ఆయన పాటలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రైతులు నాట్లు వేసే సమయానికే రైతుబంధు డబ్బులు ఖాతాల్లో పడేవని కేటీఆర్ చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటివరకు మూడుసార్లు రైతుబంధు ఇవ్వలే దని ఆరోపించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెం టీలతో పాటు హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చలేదని విమర్శించారు.ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని భావించా రని కేటీఆర్ అన్నారు. కానీ పరిస్థితి ‘అన్న వస్తానికి పోతే ఉన్న వస్త్రం పోయినట్లు’ తయారైందని వ్యాఖ్యానించారు. మహబూబాబా ద్‌లో కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించిన నాయకుడు కనిపించకుండా పోయారని ఎద్దేవా చేశారు.2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

తెలంగాణలో టెట్ ఫలితాలు విడుదల..

70.07 శాతం ఉత్తీర్ణత



హైదరాబాద్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, ఎయిడెడ్, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచే స్తున్న ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన టీజీటెట్-ఇన్‌సర్వీస్ టీచర్స్-2026 ఫలితాలు విడుదలయ్యాయి. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, టీజీటెట్ చైర్‌పర్సన్ శని వారం ఫలితాలను విడుదల చేశారు.జులై 21న విడుదలైన నోటిఫికేషన్ ప్రకారం సెప్టెంబర్ 8, 9 తేదీల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) నిర్వహించారు. మూడు విడతల్లో ఆన్‌లైన్ పరీక్షలు జరిగాయి. మొత్తం 24,986 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 22,477 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 15,749 మంది అర్హత సాధించారు. రాష్ట్రవ్యా ప్తంగా 70.07 శాతం ఉత్తీర్ణత నమోదైంది. పేపర్-1లో 4,942 మంది పరీక్షకు హాజరుకాగా.. 3,398 మంది (68.76%) అర్హత సాధించారు.పేపర్-2 గణితం, సైన్స్ విభాగంలో 9,131 మంది పరీక్ష రాశారు. వీరిలో 6,720 మంది (73.60%) ఉత్తీర్ణులయ్యారు.పేపర్-2 సోషల్ స్టడీస్‌లో 8,404 మంది పరీక్షకు హాజరుకాగా.. 5,631 మంది (67%) అర్హత సాధించారు.అభ్యర్థులు తమ ఫలితాలతో పాటు మార్కుల వివరాలను పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సమీపంలోని మీ-సేవ కేంద్రాల్లోనూ మార్కుల వివరాలను పొందవచ్చని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

తెలంగాణ తెగువకు, ధిక్కార స్వరానికి

ఐలమ్మ నిలువెత్తు రూపం

- చాకలి ఐలమ్మ 131వ జయంతి
- ఘన నివాళి అర్పించిన కేసీఆర్
- నాటి రాచరిక వ్యవస్థను ధైర్యంగా ఎదిరించిన వీరవనిత అని కేసీఆర్ కితాబు
- ఐలమ్మ పోరాట పటిమ నేటి యువతకు ఆదర్శనీయమని వ్యాఖ్య



హైదరాబాద్,తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రత్యేక ప్రకటన విడుదల చేస్తూ... తెలంగాణ తెగువకు, ధిక్కార స్వరానికి ఆమె నిలువెత్తు రూపమని కొనియాడారు. నాటి రాచరిక వ్యవస్థను ధైర్యంగా ఎదిరించి, రైతాంగ హక్కుల కోసం పోరాడిన ధీర వనిత అని ప్రశంసించారు. అణచివేతకు గురవుతున్న బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని ఆమె ప్రపంచానికి చాటిచ ప్పారని పేర్కొన్నారు. కేవలం భూస్వాములను వ్యతిరేకించడమే కాకుండా, అప్పట్లోనే చట్టాల పరిధిలో కోర్టుల ద్వారా న్యాయం పొంది ఆమె ప్రజాస్వామిక నిబద్ధతను చాటుకున్నారని కేసీఆర్ గుర్తుచేశారు. ఐలమ్మ పోరాట పటిమ నేటి యువతకు ఎప్పుడూ ఆదర్శనీయమని, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆమె స్ఫూర్తి చాలా అవసరమని అభిప్రాయపడ్డారు. తాను చేపట్టిన శాంతియుత మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ ఆమె పోరాట స్ఫూర్తి అంతర్భాగంగా ఉందన్నారు. చాకలి ఐలమ్మ చరిత్రను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే తమ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించే సంప్రదాయానికి శ్రీకారం చుట్టామని కేసీఆర్ వెల్లడించారు.

దేవుళ్ల దగ్గర రాజకీయ నేతల పాటలు పెట్టడం సరికాదు



జగిత్యాల, సెప్టెంబర్ 26 : జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. దేవుళ్ల దగ్గర రాజకీయ నేతల పాటలు పెట్ట డమెంటని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికీ విష సంస్కృతినే అని చెప్పారు. హైదరాబాద్ సంస్కృతి జగిత్యాలకు కూడా పాకిందని తెలిపారు. వినాయకుడి దగ్గర శివపార్వతుల పాటలు పెట్టాలని సూచించారు.కనీసం గణే శ్ వాహనం ఎలుక గురించి పాడిన అభ్యం తరం లేదని ఎమ్మెల్యే సంజయ్ చెప్పుకొచ్చా రు. రాజకీయ నేతల పాటలు పెడితే పోలీ సులు జోక్యం చేసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. దేవుడి పాటల విషయంలో రాజకీ యాలు వద్దని చెప్పారు. ‘నేను రేవంత్‌రెడ్డితో కలిసి పని చేస్తున్నా.. అంత మాత్రానా జై రేవంత్‌రెడ్డి’ అని అనాల్సిన పని లేదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

మత్స్యకారులకు ఉచితంగా

50 కిలోల బియ్యం



అమరావతి, సెప్టెంబర్ 26రాష్ట్రంలో భారీ వర్షాలు, ఉత్తరాంధ్రలో వరద పరిస్థితిపై సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముంపు ప్రాంతాల్లో చేపట్టిన పునరావాస చర్య లను అధికారులు సీఎంకు వివరించారు. వేటకు వెళ్లలేకపోయిన మత్స్యకారుల కుటుం బాలను ఆదుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.వరద జలాలను పూర్తిస్థాయిలో నిల్వ చేసుకునేందుకు పులిచింతల దిగువన, ప్రకాశం బ్యారేజీకి ఎగువన బ్యారేజీల నిర్మాణా నికి ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్రానికి పంపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారు లను ఆదేశించారు. గతంలో చేసిన ప్రతిపా దనలను ముందుకు తీసుకెళ్లాలని సూచిం చారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, ఉత్తరాం ధ్రలో వరద పరిస్థితులపై సీఎస్ సాయిప్ర సాద్ సహా ఉన్నతాధికారులతో సీఎం టెలీకా న్ఫరెన్స్ నిర్వహించారు. గత ఐదు రోజులుగా సముద్రంలో వేటకు వెళ్లలేకపోయిన మత్స్య కార కుటుంబాలకు ఉచితంగా 50 కిలోల బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. నీటిని రిజర్వాయర్‌లోకి తరలించాలి: ఉత్తరాంధ్రలో నదీ ప్రవాహాలు, ముంపు పరిస్థితిని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. ముంపు ప్రాంతాల్లో చేపడుతున్న పునరావాస చర్యలను అధికారులు సీఎంకు తెలిపారు. హిర మండలం లిఫ్ట్ ప్రాజెక్టుకు విద్యుత్ సౌకర్యం కల్పించే ప్రక్రియను వేగవంతం చేసి, పనులు పూర్తి చేసి వంశధార నీటిని రిజర్వాయర్‌లోకి తరలించాలని ఇరిగేషన్, విద్యుత్ శాఖల అధికారులను చంద్రబాబు ఆదేశించారు. వివిధ జిల్లాల్లో రిజర్వాయర్లను నింపేందుకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు.

మహిళా లోకానికి చాకలి ఐలమ్మ పోరాటమే స్ఫూర్తి.

- చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిది
- పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



పరిగి, సెప్టెంబర్ 27 (తెలంగాణ డైలీ న్యూస్) :
భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఆమె చేసిన పోరాటాలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన ధీరవనిత, మహిళా లోకానికి గొప్ప స్ఫూర్తిప్రదాత చాకలి ఐలమ్మ అని ఆయన అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వీరనారీమణి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. సామాజిక చైతన్యం: అప్పట్లో పేద ప్రజలపై, బహుజనులపై జరుగుతున్న దోపిడీని ఎదిరించి నిలబడిన ధైర్యశీలి ఐలమ్మ అని ఆయన గుర్తుచేశారు.హక్కుల సాధన: కేవలం తన కుటుంబం కోసం మాత్రమే కాకుండా, సాటి సమాజం కోసం, భూమి మరియు భుక్తి కోసం ఆమె చేసిన పోరాటం తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో సువర్ణాక్షరాలతో ఉందన్నారు. మహిళా శక్తికి ప్రతీక: ఏనాడూ వెనకడుగు వేయని ఆమె తెగువ నేటి తరంలోని మహిళలకు, యువతకు ఎప్పటికీ ఆదర్శప్రాయమని, ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, పరిగి కౌన్సిలర్స్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పరిగిలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు.

- ఉత్సాహంగా విద్యార్థులకు వ్యాసరచన, పోస్టర్ పోటీలు..



పరిగి, సెప్టెంబర్ 27 (తెలంగాణ డైలీ న్యూస్) :
ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా “2047లో తెలంగాణ పర్యాటక రంగంపై నా దృష్టికోణం” అనే అంశంపై పరిగి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నంబర్ 2 పాఠశాలలో వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, పోస్టర్ రూపకల్పన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు తెలంగాణ పర్యాటక రంగం భవిష్యత్తుపై తమ సృజనాత్మక ఆలోచనలను వ్యాసాలు, పోస్టర్ల రూపంలో వ్యక్తపరిచారు. విద్యార్థుల్లో పర్యాటక రంగంపై అవగాహన, సృజనాత్మకత తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక వారసత్వంపై ఆసక్తిని పెంపొందించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యం. ?ఈ పోటీలలో వ్యాసరచన విభాగంలో పదవ తరగతికి చెందిన ఎస్. భవ్య శ్రీ ప్రథమ స్థానం, కే. అక్షిత ద్వితీయ స్థానం, అసాద్- ఉర్-రెహ్మాన్ తృతీయ స్థానం సాధించారు. అలాగే పోస్టర్ రూపకల్పన విభాగంలో సానియా ప్రథమ స్థానం, టి. పవిత్ర ద్వితీయ స్థానం, కే. యశ్వంత్ కుమార్ తృతీయ స్థానం సాధించారు.?పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు మండల విద్యాధికారి ఎం. అంజయ్య బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎం. అంజయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు ఇలాంటి విద్యా, సాంస్కృతిక సృజనాత్మక కార్యక్రమాల్లో మరింత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను వెలికితీయాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సంఖ్య 2 ప్రధానోపాధ్యాయులు శంకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లా పరిగిలో ఉద్రిక్తత...

- విధుల్లో ఉన్న కానిస్టేబుల్‌పై కత్తితో హేయమైన దాడి..
- నిందితులకు కఠిన శిక్ష తప్పదని హెచ్చరించిన - ఎస్పీ



పరిగి, సెప్టెంబర్ 27 (తెలంగాణ డైలీ న్యూస్) :
శాంతిభద్రతల పరిరక్షణ కోసం రాత్రింబవళ్లు శ్రమించే రక్షక భటుల ప్రాణాలకే రక్షణ లేని పరిస్థితి ఒక్కోసారి ఆందోళన కలిగిస్తుంటుంది. సరిగ్గా ఇలాంటి ఒక అవాంఛనీయ ఘటనే వికారాబాద్ జిల్లాలోని పరిగి పట్టణంలో చోటుచేసుకుంది.
?స్థానిక సమాచారం ప్రకారం, వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిసే తరుణంలో అనుకోని పరిణామాలు తలెత్తాయి. శుక్రవారం అర్ధరాత్రి దాటి, సరిగ్గా తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో పట్టణంలోని రెండు వేర్వేరు వర్గాల మధ్య మాటామాటా పెరిగి తీవ్ర ఘర్షణకు దారితీసింది. ఆ సమయంలో ఆ ప్రాంతంలో శాంతిభద్రతలను కాపాడేందుకు, అల్లర్లను అదుపు చేసేందుకు పోలీసు యంత్రాంగం రంగంలోకి దిగింది.ఘర్షణ జరుగుతున్నదనే సమాచారం అందిన వెంటనే పరిగి పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ నర్సింలు ఎలాంటి ప్రాణభయం లెక్కచేయకుండా క్షణాల వ్యవధిలో సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఇరువర్గాలను సముదాయించి, గొడవను అదుపులోకి తెచ్చేందుకు ఆయన తీవ్రంగా శ్రమించారు.
అయితే, శాంతియుత వాతావరణాన్ని కోరుకోని కొందరు అసాంఘిక శక్తులు పోలీసుల హెచ్చరికలను బేఖాతరు చేశాయి. ఈ గొడవలో ప్రధాన నిందితుడిగా గుర్తింపు పొందిన ఓ వ్యక్తి మరింత తెగింపుతో వ్యవహరించాడు. విధుల్లో ఉండి శాంతిభద్రతలను కాపాడటానికి ప్రయత్నిస్తున్న కానిస్టేబుల్ నర్సింలుపై ఏమాత్రం కనికరం లేకుండా కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు. ఈ హఠాత్పరిణామంలో కానిస్టేబుల్ కడుపులోకి కత్తి దిగడంతో తీవ్ర గాయాలై రక్తపు మడుగులో కుప్పకూలిపోయారు.

- సకాలంలో స్పందించిన ఉన్నతాధికారులు..

ఈ దారుణ ఘటనపై స్థానిక పోలీసులు క్షణం కూడా ఆలస్యం చేయకుండా అప్రమత్తమయ్యారు. పరిగి ఎస్ఐ, సీఐ డీఎస్పీ తక్షణమే స్పందించి హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. తీవ్ర రక్తస్రావంతో బాధపడు తున్న కానిస్టేబుల్ నర్సింలును వెంటనే పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక వైద్య చికిత్స అందించారు. పరిస్థితి తీవ్రతను గమనించిన అధికారులు, మరింత మెరుగైన వైద్యం అందజేయా లనే ఉద్దేశంతో ప్రత్యేక అంబులెన్స్‌లో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ప్రాంతంలో గల ప్రముఖ కాంటినెంట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఆయనకు ప్రత్యేక చికిత్స అందుతుండగా, ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్య బృందం వెల్లడించింది.

- చికిత్స పొందుతున్న కానిస్టేబుల్‌ను పరామర్శించిన జిల్లా ఎస్పీ

విషయం తెలిసిన వెంటనే వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అత్యవస రంగా హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. గచ్చిబౌలి కాంటినెంట్ ఆసుపత్రికి చేరుకుని, చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ నర్సింలును స్వయంగా పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ?ఈ సందర్భంగా కానిస్టేబుల్ కుటుంబ సభ్యులను కలిసి వారికి వ్యక్తిగతంగా ధైర్యం చెప్పారు. పోలీస్ శాఖ తరఫున కుటుంబా నికి పూర్తి స్థాయి అండదండలు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఎట్టి పరిస్థి తుల్లోనూ వైద్య ఖర్చుల విషయంలో వెనుకాడకుండా ఉత్తమమైన వైద్యం అందించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని, వైద్య నిపుణులను ఎస్పీ ఆదేశించారు. ఈ ఉదంతంపై పరిగి పోలీస్ స్టేషన్‌లో హత్యాయత్నం విధులకు ఆటంకం కలిగించిన కింద క్రిమినల్ కేసులు నమోదు చేయబడ్డాయి. కేసు దర్యాప్తు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ స్థానిక అధికారుల ను కఠినంగా ఆదేశించారు. ఘటనా స్థలానికి సంబంధించిన అన్ని రకాల శాస్త్రీయ ఆధారాలను సేకరించాలని సూచించారు.

- శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

సమాజంలో శాంతిభద్రతలను కాపాడేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్న పోలీసు సిబ్బందిపై దాడులకు పాల్పడే వారిని ఎంతమాత్రం ఉపేక్షించేది లేదు. విధుల్లో ఉన్న సిబ్బందిని బెదిరించడం, భౌతిక దాడులకు దిగడం చట్టరీత్యా నేరం. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు, వారిపై వెంటనే 'రౌడీ షీట్' తెరవడం జరుగుతుంది. చట్టాన్ని ఎవరైనాసరే చేతుల్లోకి తీసుకోవాలని చూస్తే కఠినమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎస్పీ తెలిపారు. ?రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు జిల్లా వ్యాప్తంగా గట్టి నిఘా ఉంచాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. పండుగలు, నిమజ్జనాలు లేదా సామాజిక ఆందోళనల పేరిట ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, ఆయుధాలతో సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతుల కు గురిచేసినా, పోలీసుల విధులకు అడ్డంకులు సృష్టించినా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ స్పష్టం చేశారు. ?ఈ సంఘటనకు సంబంధించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి, నిందితులకు అత్యంత కఠినమైన శిక్ష పడేలా న్యాయపరమైన చర్యలు చేపడతామని ఆమె తెలిపింది.

చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు నేటితరానికి స్ఫూర్తి...

- సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు..



పరిగి, సెప్టెంబర్ 27(తెలంగాణ డైలీ న్యూస్) : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, ధైర్యసాహసాల ప్రతిరూపం చాకలి ఐలమ్మ జయంతిని సీపీఎం ఆధ్వర్యంలో పరిగి పట్టణంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆమె విగ్రహానికి సీపీఎం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ?ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య, బుస్స చంద్రయ్య మాట్లాడుతూ... ?తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, భూమి కోసం ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయక మని కొనియాడారు. ?నాటి భూస్వామ్య దోపిడీకి, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింద ని గుర్తుచేశారు. ?హక్కుల కోసం పోరాటం: పేదలు, వ్యవసాయ కూలీలు, రైతులు, మహిళలు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. సమాజంలో అసమానతలు తొలగిపోయి, నిజమైన సమానత్వం మరియు సామాజిక న్యాయం సిద్ధించే వరకు ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మహబూబ్, చీమ్మ, ప్రభుత్వం, ఎల్లప్ప, బాబు, రాములుతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ముజాహిద్ పూర్ ఎస్సీ కాలనీ వినాయక నిమజ్జనం.

కుల్కచర్ల, సెప్టెంబర్ 27 (తెలంగాణ డైలీ న్యూస్) :
వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్‌పూర్ గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎస్సీ కాలనీలో వెలిసిన గణనాథుని నిమజ్జన వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో ముగిశాయి. వినాయక ప్రతిష్టాపన జరిగి 13 రోజులు పూర్తి కావడంతో, శనివారం నాడు గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. నిమజ్జనంలో భాగంగా భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే లడ్డూల వేలం పాట అత్యంత ఉత్సాహంగా సాగింది. 13 రోజుల పాటు స్వామివారి పూజలందుకున్న ప్రతిష్టాత్మకమైన లడ్డూలను దక్కించుకోవడానికి భక్తులు 13 రోజులు పూజలందుకున్న మహా ప్రసాదమైన పెద్ద లడ్డును రూ. 20,000 ధర వెచ్చించి చిట్టెల వంశీ, తండ్రి నర్సింలు, దక్కించుకున్నారు. అలాగే, చిన్న లడ్డును రూ. 18,500 ధర పెట్టి జిల్లెల్ల చందు, తండ్రి చిన్న పెంటయ్య, సొంతం చేసుకున్నారు. ?ఈ సందర్భంగా లడ్డూలను దక్కించుకున్న విజేతలు మాట్లాడుతూ... “మా కాలనీలో వినాయక స్వామి కృపతో మాకు ఈ అదృష్టం దక్కడం చాలా సంతోషంగా ఉంది. గణనాథుని ఆశీసులు మా కుటుంబంపై, మా కాలనీ ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నాము. భగవంతుని ప్రసాదంగా ఈ లడ్డూను దక్కించుకోవడం మా పూర్వజన్మ సుపృతమ భావిస్తున్నాము” అని ఆనందం వ్యక్తం చేశారు.



- కాలనీ పెద్దల స్పందన...

కాలనీ పెద్దలు మాట్లాడుతూ... “గడచిన 13 రోజులుగా మా ఎస్సీ కాలనీలో వినాయక ఉత్సవాలు ఎంతో ప్రశాంతంగా, భక్తిభావంతో జరిగాయి. కులమతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ఈ వేడుకల్లో పాల్గొనడం మన ఊరి ఐక్యతకు నిదర్శనం. వినాయకుడి చొరవతో మా కాలనీలో సుభిక్షంగా ఉంది” అని తెలిపారు


- మాజీ సర్పంచ్ దంపతులకు ఘన సన్మానం

ఈ వేడుకల్లో భాగంగా కాలనీకి వినాయక ప్రతిమను ఇప్పించి, వేడుకలకు సహకరించిన గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీ ఆనంద్ దంపతులను కాలనీ పెద్దలు, యువకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. తమ కాలనీ అభివృద్ధికి, పండుగలకు వారు చేస్తున్న సహకారాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ?ఈ కార్యక్రమంలో ముజాహిద్‌పూర్ ఎస్సీ కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు, పాల్గొన్నారు.

ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాలపై సమగ్ర విచారణ జరపాలి

బాలానగర్ సెప్టెంబర్ 27 (
:ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ మెదక్–మల్కాజిగిరి జిల్లా అధికార ప్రతినిధి మదన్ మోహన్ డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల జాబితాల నిర్వహణపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి వ్యక్తం చేసిన అభ్యంతరాలపై సమగ్రంగా విచారణ జరిపించాలని ఆయన కోరారు.
ఇటీవల 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ప్రచురించిన పరిశోధనాత్మక కథనం ప్రకారం, గత పది నెలల్లో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి ఎన్నికల సంఘం తీసుకున్న పలు నిర్ణయాలపై కనీసం 14 సార్లు లిఖితపూర్వకంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వెల్లడైంది. కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల పేర్ల తొలగింపు--పునరుద్ధరణ, ఓటరు నమోదు ఫారం--6లో మార్పులు, ఓటర్ల జాబితాల సమాచార వ్యవస్థ నిర్వహణ వంటి కీలక అంశాలపై వారు ప్రశ్నలు లేవనెత్తినట్లు ఆ కథనం పేర్కొంది. ఫారం--6 మార్పులపై అభ్యంతరాలుకొత్త ఓటర్ల నమోదుకు ఉపయోగించే ఫారం--6లో ప్రత్యేక సవరణలపై కూడా ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు మదన్ మోహన్ తెలిపారు. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం ప్రకారం, ఫారం--6లో గత ప్రత్యేక ఓటర్ల జాబితాలో దరఖాస్తుదారుడి పేరు లేదా తల్లిదండ్రులు, తాతముత్తాతల పేర్లు ఉన్నాయా అనే వివరాలను కోరే అంశాన్ని చేర్చారు. ఈ మార్పును చట్టపరమైన నిబంధనలను సవరించకుండా చేయడం సరికాదని కమిషనర్లు అభిప్రాయపడినట్లు నివేదిక వెల్లడించింది.
ఓటర్ల జాబితాలకు సంబంధించిన సమాచేసినట్లు మదన్ మోహన్ తెలిపారు. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం ప్రకారం, ఫారం--6లో చార వ్యవస్థపై అధికారాల కేంద్రీకరణ జరుగుతోందన్న ఆందోళనలను కూడా ఇద్దరు కమిషనర్లు వ్యక్తం చేసినట్లు నివేదికలో పేర్కొన్నారు.


టీం మార్వెల్ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ



కుత్బుల్లాపూర్ /గాజులరామారం, సెప్టెంబర్ 26:
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం హెచ్ఏఎల్ కాలనీ రోడ్ నెం.1లోని రవీంద్ర స్కూల్ వద్ద టీం మార్వెల్--మార్వెల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించిన కార్యక్రమంలో వినాయక భక్తులు, స్థానికులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా టీం మార్వెల్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక ఉత్సవాల్లో భాగంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నసంతర్పణ విజయవంతానికి సహకరించిన దాతలు, వాలంటీర్లు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే ఆదేశాలు ఈ అధికారులకు పట్టవా?..

- స్లాట్లు బుక్ చేసుకుని వస్తే ఖాళీ కుర్చీలే..
- గంటల తరబడి వేచి చూసినా దక్కని సేవలు..
- సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం తీరుపై తీవ్ర విమర్శలు.



తాండూర్, సెప్టెంబర్ 27 (తెలంగాణ డైలీ న్యూస్) :
సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అధికారుల తీరు రోజురోజుకూ అత్యంత బాధ్యతారహి తంగా, నిర్లక్ష్యంగా మారుతోంది. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ సమయానికి విధులకు హాజరుకావాలని స్థానిక ఎమ్మెల్యే స్వయంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆ నిబంధనలను పాటించేవారే కరువయ్యారు. అసలు ఎమ్మెల్యే జారీ చేసిన ఆదేశాలు కూడా ఈ అధికారులకు పట్టవా? అనే రీతిలో వారి ప్రవర్తన ఉండటంతో ప్రజల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు, ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాప్రతినిధుల మాటలకే ఇక్కడ విలువ లేకుండా పోయిందంటే, ఇక సామాన్య ప్రజల గోడును పట్టించుకునే నాథుడే లేడని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఉదయం నుంచి తాండూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైంది. సబ్‌రిజిస్ట్రార్ మినహా కార్యాలయంలో విధులు నిర్వహించాల్సిన పలువురు కీలక అధికారులు మరియు సిబ్బంది ఎవరూ విధులకు హాజరుకాకపోవడంతో కార్యాలయం బోసిపోయింది. అధికారుల గైర్హాజరు కారణంగా ఎటు చూసినా ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి తప్ప, ప్రజల సమస్యలను పరిష్కరించే దిక్కు కన్పించలేదు. ఆస్తుల కొనుగోలు, విక్రయాలు అలాగే ఇతర అత్యవసర రిజిస్ట్రేషన్ల కోసం ముందుగానే ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకుని, ప్రభుత్వానికి చెల్లించాల్సిన చలానాలు సైతం ముందే కట్టి ఎంతో దూరం నుంచి కార్యాలయానికి వచ్చిన ప్రజలకు తీవ్ర నిరాశ, అవస్థలు ఎదురయ్యాయి.గంటల తరబడి కార్యాలయంలోనే వేచి చూసినా సంబంధిత అధికారులు మాత్రం ముఖం చాటేశారు. అధికారులు అందుబాటులో లేకపోవడంతో చేయాల్సిన రిజిస్ట్రేషన్ పనులన్నీ పూర్తిగా నిలిచిపోయాయి. అధికారుల ఈ ఉదానీన వైఖరిపై బాధితులు, సామాన్య ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు ఎంత చెప్పినా క్షేత్రస్థాయి అధికారుల తీరులో ఏమాత్రం మార్పు రాకపోవడం ప్రభుత్వ పాలనపై, వ్యవస్థపై ప్రజల్లో తీవ్ర అసహనానికి దారితీస్తోంది. ముందుగానే స్లాట్ బుక్ చేసుకుని, అన్ని ఏర్పాట్లు చేసుకుని సమయానికి వస్తే, అధికారుల ముఖం కూడా కనిపించకపోవడంతో తాము మళ్లీ పనులను వదులుకుని, రోజువారీ కూలీలను కోల్పోయి కొత్తగా సమయం కేటాయించుకోవాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. ప్రజల అమూల్యమైన సమయాన్ని, కష్టపడి సంపాదించుకున్న డబ్బును వృథా చేస్తున్న ఇలాంటి నిర్లక్ష్యపు అధికారులపై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.

కస్టా ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ భవేష్ మిశ్రా



ముధోల్(నిర్మల్ టౌన్), సెప్టెంబర్ 26
నిర్మల్ పట్టణంలోని కస్టా ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా శనివారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఈ పాఠశాల భవనాన్ని బీసీ బాలుర సంక్షేమ వసతి గృహంగా (హాస్టల్) వినియోగించుకునేందుకు వీలుగా అవసరమైన అన్ని ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.భవన సముదాయాన్ని పూర్తిగా పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి గృహంగా మార్చేందుకు అవసరమైన మార్పులు,చేర్పులు మరియు మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలన్నారు.పెండింగ్ పనులన్నింటినీ పూర్తి చేసి, వీలైనంత త్వరగా ఈ భవనాన్ని బీసీ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న,పలువురు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం - పోలీసుల సేవలు అభినందనీయం.

- పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ జానకి



మహబూబ్‌నగర్ జిల్లా, సెప్టెంబర్ (తెలంగాణ డైలీ న్యూస్) :
గణేష్ నిమజ్జన బందోబస్తు విధుల్లో సమర్థవంతంగా సేవలందించిన తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీసు పదవ బెటాలియన్ సిబ్బందికి జిల్లా ఎస్పీ డి.జానకి అభినందనలు మహబూబ్‌నగర్ జిల్లాలో గణేష్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా బందోబస్తు విధులు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీసు పదవ బెటాలియన్, బీచ్‌పల్లి, జోగులాంబ గద్వాల జిల్లా సిబ్బందిని జిల్లా ఎస్పీ డి.జానకి అభినందించారు.గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించడంలో భాగంగా బెటాలియన్ సిబ్బంది క్రమశిక్షణతో, సమన్వయంతో తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించారు. నిమజ్జన మార్గాలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు. ?ఈ సందర్భంగా విధుల్లో ఉత్తమంగా సేవలందించిన తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీసు పదవ బెటాలియన్ సిబ్బందిని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని ఎస్పీ కార్యాలయానికి పిలిపించి, వారి సేవలను అభినందించారు. విధి నిర్వహణలో ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఎస్పీ సూచించారు. కుటుంబానికి ప్రతి ఒక్కరి ప్రాణం ఎంతో విలువైనదని, విధులు ముగించుకుని సురక్షితంగా ఇంటికి చేరుకోవడం కూడా మన బాధ్యత అని ఎస్పీ తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. మన కోసం మన కుటుంబ సభ్యులు ఎదురుచూస్తుంటారని, అందువల్ల ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతకు ప్రాధాన్యతనిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించా లని కోరారు. ?గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా ముగియడానికి పోలీసు శాఖకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీసు పదవ బెటాలియన్ సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్వీ జెడ్పీ పాఠశాలలో ఘనంగా వ్యాసరచన పోటీలు

- మోదీ 25 ఏళ్ల పాలన, జన్మదినం పురస్కరించుకుని నిర్వహణ
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం



ముధోల్(తానూర్), సెప్టెంబర్ 26
నిర్మల్ జిల్లా తానూర్ మండలం ఎల్వీ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ పాలన పూర్తి చేసుకోవడంతో పాటు, ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ పోటీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. దేశ ప్రగతిలో ఆయన పోషించిన పాత్రను కొనియాడారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల సిబ్బంది చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గణనాథుడి ప్రత్యేక పూజలో పాల్గొన్న - మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



కుల్కచర్ల, సెప్టెంబర్ 25 (తెలంగాణ డైలీ న్యూస్) :
కుల్కచర్ల మండలం ఇప్పాయిపల్లి గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సాకలి సావిత్రి బాలయ్య దంపతుల ఆధ్వర్యంలో ఈ పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ పవిత్ర వేడుకకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, పరిగి వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ (ఆర్టీవో) నరేందర్ నాయక్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బొలుసని భీమిరెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. భక్తిశ్రద్ధలతో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడారు. విఘ్న?వేశ్వరుని దయతో పరిగి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి పండుగలు జరుపు కోవడం మన సంస్కృతి అని, ఇలాంటి వేడుకలు గ్రామంలో ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. భక్తులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పూజా కార్యక్రమాల అనంతరం గ్రామంలో భక్తుల కోసం భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్థులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పాల్గొని ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో? స్థానిక సర్పంచ్ ఎర్రం పోటి మల్లేష్, రాంపూర్ సర్పంచ్ చెక్కల తిరుపతయ్య, మాజీ సర్పంచ్ కావలి నరసింహులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సేరి రాంరెడ్డి, పరిగి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, కుల్కచర్ల మండల గౌడ సంఘం ఉపాధ్యక్షుడు షాబాద్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మాలే కృష్ణయ్య గౌడ్, మాజీ మండల రైతు సంఘం అధ్యక్షులు కొత్తబలిజ రాజు, మార్కెట్ కమిటీ సభ్యులు భరత్ రెడ్డి, నాయకులు తమ్మలి రామచంద్రయ్య, జి. ఆనంద్, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గాదే రామయ్య, రఘు గౌడ్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసుల మల్లయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే వెంకటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, నీల రాఘవేందర్, శంకర్, మధు, శివాజీ యూత్ సంఘ సభ్యులు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

దళిత సర్పంచ్ ఎర్రోళ్ల జగన్, ను వేధిస్తే సహించేది లేదు..

- దళిత సర్పంచ్ గెలుపును జీర్ణించుకోలేకపోతున్న అగ్రకుల నేతలు.
- ఉప సర్పంచ్ శాంతన్ రెడ్డిని వెంటనే పదవి నుండి తొలగించాలి..
- కొందుర్గు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఆనెగాళ్ళ ఆనంద్



శాంతన్ రెడ్డిని అడ్డం పెట్టుకుని సర్పంచ్ జగన్‌ను అడుగడుగునా ఇబ్బంది పెడుతున్నారని, గ్రామ అభివృద్ధి పనులు చేయకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. ?ఎర్రోళ్ల జగన్ కేవలం ఒక సర్పంచ్ మాత్రమే కాదని, సమాజంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మరియు అగ్రకుల పేదల హక్కుల కోసం మొదటి నుండి పోరాటాలు చేసిన నిబద్ధత కలిగిన ఉద్యమ నాయకుడని కొనియాడారు. గ్రామంలో పేదల పెత్తనం సాగుతుందనే అక్కసుతోనే కొందరు కుట్రపూరితంగా ఆయనపై నిరాధార ఆరోపణలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.

– కలెక్టర్‌కు ఎమ్మార్పీఎస్ విజ్ఞప్తి..

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ స్పందించి, తక్షణమే పెంజర్ల గ్రామ ఉప సర్పంచ్ శాంతన్ రెడ్డిని పదవి నుండి సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనెగాళ్ళ ఆనంద్ డిమాండ్ చేశారు. దళిత సర్పంచ్‌లను ఇబ్బంది పెట్టే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఎలాంటి అడ్డంకులు లేకుండా సజావుగా గ్రామ అభివృద్ధి పనులు చేపట్టేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఒకవేళ ఇదే పద్ధతి కొనసాగితే, దళిత సర్పంచ్‌లందరిని ఇతర ప్రజాప్రతినిధులను కలుపుకుని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తీవ్రంగా హెచ్చరించారు.

కుబీర్ మండల సమాఖ్య కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు గ్రేడింగ్ ప్రమాణాలపై శిక్షణ



ముధోల్ (కుబీర్), సెప్టెంబర్ 26

కుబీర్‌లోని మండల సమాఖ్య కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలు (ఎస్‌హెచ్‌జీ), గ్రామ సంఘాలు (వీఓ), మండల సమాఖ్య (ఎంఎస్) కార్యవర్గ సభ్యులకు సంఘాల పనితీరు, గ్రేడింగ్ ప్రమాణాలపై శనివారం ఒక రోజు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమానికి ఓరగల్లు మహా సమాఖ్య ప్రతినిధులు, సీనియర్ సీఆర్‌పీలు డి. శోభారాణి, బి. పుష్పలత హాజరై సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంఘాల పనితీరును మెరుగుపరచడం, రికార్డులను పక్కాగా నిర్వహించడం, గ్రేడింగ్ విధానాలపై సభ్యులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.సెర్ప్ నిబంధనల ప్రకారం స్వయం సహాయక సంఘాల గ్రేడింగ్‌కు ప్రత్యేక విధానాలు ఉన్నాయని, వాటిని ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని అధికారిక నివేదికలను ఉటంకిస్తూ వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు, వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లా స్పేరోస్ నెట్వర్క్ నూతన కమిటీ ఎన్నిక..

- జ్ఞాన సమాజ నిర్మాణమే స్పేరోస్ నెట్వర్క్ ధ్యేయం.
- రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్నపూర్ శ్రీనివాస్



పరిగి, సెప్టెంబర్ 27 (తెలంగాణ డైలీ న్యూస్) :

స్పేరోస్ నెట్వర్క్ వికారాబాద్ జిల్లా నూతన కమిటీ నియామకం ?పరిగి పట్టణంలోని బృందావన్ గార్డెన్స్ లో స్పేరోస్ నెట్వర్క్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్నపూర్ శ్రీనివాస్ జిల్లా ఇన్చార్జి మైలారం జగన్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ?జిల్లా నూతన కమిటీ వివరాలు, అధ్యక్షులు హెచ్. ముకుంద్ దౌల్తాబాద్, జనరల్ సెక్రెటరీ విజయ్ కుమార్ మర్పల్లి,వైస్ ప్రెసిడెంట్ మహిపాల్ దౌల్తాబాద్, అరవింద్ వికారాబాద్,కోశాధికారి నరేందర్ బర్కత్ పల్లి, జాయింట్ సెక్రెటరీ ప్రవీణ్ కులక్చర్ల, నరసింహులు పరిగి, వినయ్ మోమింకలన్, ఆర్గనైజర్ సెక్రెటరీ మహేష్ కులక్చర్ల, కృష్ణా పూడూర్,ఎగ్జిక్యూటివ్ నెంబర్: బాబు బర్కత్ పల్లి, వెంకటయ్య పరిగి, ప్రేరణ ఇన్చార్జ్ చిన్న నరసింహులు దోమ, స్పోక్ పర్సన్ శ్రావణ్ కుమార్ పరిగి అడ్వైజర్స్ రాజేష్ పూడూరు, చంద్రయ్య పరిగి, ?ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్నపూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవం అనే లక్ష్యంపైన నిరంతరం ప్రజలను చైతన్య పరుస్తూ జ్ఞాన సమాజాన్ని నిర్మించడమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నదే స్పేరోస్ నెట్వర్క్ అని అన్నారు. నేటి వరకు ఎంతో మందిని డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, పైలెట్లుగా తయారు చేసి యువతను స్వయం ఉపాధి రంగం వైపు నడిపిస్తూ సమాజంలో సగౌరవంగా ఆత్మగౌరవంతో జీవించడానికి మాజీ ఐపిఎస్ ఆఫీసర్ స్పేరోస్ నెట్వర్క్ ఫౌండర్, జ్ఞానయోధ, సుప్రీమ్ స్పేరో డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ వారి ఆలోచన విధానాన్ని గ్రామస్థాయిలో గడప గడప – గుండె గుండెకు తీసుకెళ్లే సువర్ణ అవకాశాన్ని స్పేరోస్ నెట్వర్క్ మనకు కల్పిస్తున్నదని అన్నారు. నిరంతరం స్థానిక సమస్యలపైన స్పందించి వాటి పరిష్కరణ దిశగా ప్రయత్నిస్తూ నాయకత్వాన్ని బలోపేతం చేసుకుంటూ ప్రతి ఒక్కరు నాయకునిగా నిలబడాలన్న ఆలోచనతో ముందుకు రావాలని స్పేరోస్ నెట్వర్క్ లో భాగస్వామ్యం అవ్వాలని, పూలే, అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వికారాబాద్ మేధ్చల్ జిల్లాల ఇన్చార్జి మైలారం జగన్, నాగర్ కర్నూలు జిల్లా ఇన్చార్జ్ బోడ వెంకటేష్, సీనియర్ స్పేరో మహిపాల్, కృష్ణ, అరుణ్, అశోక్, అనిల్, శ్రీనివాస్, మల్లేష్, కుప్పగిరి సాయిలు, శ్రీకాంత్, వెంకటేష్, అధ్యక్షులు చిన్న, సంతోష్ పాల్గొన్నారు.

నిర్మల్‌లో భూసమస్యల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చొరవ

పెండింగ్ భూభారతి దరఖాస్తులను వెంటనే తేల్చేయాలని కలెక్టర్ ఆదేశాలు



ముధోల్ (నిర్మల్),సెప్టెంబర్ 26: జిల్లాలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను నిబంధనల ప్రకారం యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను గట్టిగా ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ,సర్వే శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఆయన"భూభారతి దరఖాస్తుల పరిష్కారం – రీ–సర్వే ప్రక్రియ"పై ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, ఏ ఏ మండలాల్లో ఎక్కువ ఫైళ్లు నిలిచిపోయాయో వాటిపై ప్రత్యేక నివేదికను అడిగి తెలుసుకున్నారు.నిర్దేశిత గడువు ముగిసినా దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ,విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అదేవిధంగా జిల్లాలో జరుగుతున్న డిజిటల్ రీ–సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న సరిహద్దు వివాదాలను స్థానిక రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో త్వరగా పరిష్కరించాలని సూచించారు. రైతులు మరియు భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా ఈ ప్రక్రియ సాగాలని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మండలాల వారీగా తానే స్వయంగా ప్రగతిని సమీక్షిస్తానని,అధికారులు లక్ష్యాలను పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి (ణ¬ా), సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు (ూణ),అన్ని మండలాల తహసీల్దార్లు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- **సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి**
- **పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ డిమాండ్**
- **ఎన్టీపీసీ సోలార్ కాంట్రాక్టు కార్మికుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక**





రామగుండం ఎన్టీపీసీ, సెప్టెంబర్ 26

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కాంట్రాక్టు కార్మికుల హక్కులను తీవ్రంగా కాలరాస్తున్నాయని, వాటిని వెంటనే రద్దు చేయాలని పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. రామగుండం ఎన్టీపీసీ ఐఎఫ్‌టియూ (×ఖీఖ) కార్యాలయంలో నిర్వహించిన ఎన్టీపీసీ సోలార్ కాంట్రాక్టు కార్మికుల సంఘం నూతన నిర్మాణ జనరల్ బాడీ సమావేశానికి ఐఎఫ్‌టీయూ నాయకుడు ఎండీ సాదిక్ అధ్యక్షత వహించగా, చిలుక శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు పూర్తిగా కార్మిక వ్యతిరేక విధానాలతో కూడుకున్నవని విమర్శించారు. వీటి వల్ల కార్మికులకు ఉన్న సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు, సమ్మె హక్కులకు విఘాతం కలగడమే కాకుండా, పని గంటలను పెంచేందుకు యాజమాన్యాలకు అవకాశం కల్పించారని ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం కాంట్రాక్టు కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.విద్యుత్ ఉత్పత్తి, ఉత్పాదకతలో రామగుండం ఎన్టీపీసీ దేశంలోనే ప్రముఖ సంస్థగా నిలిచి అనేక అవార్డులు అందుకంటున్నప్పటికీ, ఇక్కడ పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పరిస్థితులు మాత్రం దుర్భరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థలో సుమారు 350 మంది శాశ్వత కార్మికులు ఉంటే, 4 వేల మందికి పైగా కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారన్నారు. శాశ్వత కార్మికులతో సమానంగా విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందని, తక్షణమే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక:సమావేశం అనంతరం ఎన్టీపీసీ సోలార్ ప్లాంట్ కాంట్రాక్టు కార్మికుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడు: ఎండీ సాదిక్,ఉపాధ్యక్షుడు: జి. సురేష్,ప్రధాన కార్యదర్శి: ఎం. రమేష్,సహాయ కార్యదర్శి: సాజిత్,కోశాధికారి: సీహెచ్. శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు: ఎం. సతీష్, ఆర్. శివ, పి. సంతోష్, ఏ. రాజు, గణేష్, వి. రమేష్, ఎస్‌డీ. సమీర్, ఎండీ. సాజిద్.ఈ సమావేశంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే. రాజన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఈ. నరేష్, జిల్లా నాయకులు తోకల రమేష్, ఐ. రాజేశం, ఎం. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక' పై శిక్షణా కార్యక్రమం



ముధోల్(కుభీర్),సెప్టెంబర్ 26

కుబీర్ మండల కేంద్రంలోని ప్రజాపరి షత్ కార్యాలయంలో వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక (వీజీపీపీ) రూపకల్పనపై శనివారం అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో భీమారావు,ఎంపీఓ భీమేష్, ఏపీఓ హరిలాల్ మాట్లాడుతూ.. గ్రామాల సమగ్ర అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికలపై విస్తృతంగా వివరించారు. ప్రజల కనీస అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి,వాటికి అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రణాళికల్లో చేర్చే విధానాన్ని ప్రజాపతినిధులకు క్షుణ్ణంగా వివరించారు.స్థానిక అవసరాలకు తగ్గట్టుగా నిధులను ఎలా వినియోగించుకోవాలో సూచించారు.

న్యూజిలాండ్ టూర్‌కు టీమిండియా కెప్టెన్ ఛేంజ్.. గిల్ స్థానంలో శ్రేయస్.



వచ్చే అక్టోబర్ అలాగే నవంబర్ నెలలలో భారత క్రికెట్ జట్టు న్యూజిలాండ్ దేశంలో పర్యటించనుంది. ఈ పర్యటనలో భాగంగా ఐదు టీ20లు, ఐదు వన్డేలు అలాగే రెండు టెస్ట్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అయితే ఈ టూర్ షెడ్యూల్ చాలా టైట్?గా ఉండటంతో టీమిండియా మేనేజ్‌మెంట్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. ముఖ్యంగా వన్డే సిరీస్ ముగిసిన వెంటనే కేవలం మూడు రోజుల వ్యవధిలోనే టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుండటం ఆటగాళ్లపై తీవ్రమైన భారాన్ని మోపుతోంది. ఈ బిజీ క్యాలెండర్ కారణంగా జట్టు కూర్పులో మార్పులు చేయాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. గిల్ స్థానంలో పగ్గాలు అందుకోనున్న శ్రేయస్సన్డే సిరీస్ చివరలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తోపాటు జస్‌ప్రీత్ బుమ్రా, కేఎల్ రాహుల్, మహమ్మద్ సిరాజ్ వంటి స్టార్ ఆటగాళ్లు సిరీస్‌ను మధ్యలోనే విడిచిపెట్టే అవకాశం ఉంది. టెస్ట్ మ్యాచ్‌లకు ముందు న్యూజిలాండ్ పిచ్‌లపై తగినంత ప్రాక్టీస్ చేయడానికి ఈ నిర్ణయం తీసుకోనున్నారు. ఇలాంటి పరిస్థితులలో చివరి రెండు వన్డే మ్యాచ్‌లకు వైస్ కెప్టెన్‌గా ఉన్న శ్రేయస్ అయ్యర్ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. యంగ్ ప్లేయర్లతో కూడిన ఈ కీలక మ్యాచ్‌లలో అయ్యర్ కెప్టెన్సీ సామర్థ్యానికి అసలు పరీక్ష ఎదురుకానుంది.

కోచింగ్ సిబ్బందిలో కూడా మార్పులుకేవలం ఆటగాళ్లు మాత్రమే కాకుండా భారత జట్టు కోచింగ్ సిబ్బంది కూడా రెండుగా విడిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మూడో వన్డే ముగిసిన వెంటనే టెస్ట్ జట్టుతో కలిసి ప్రత్యేక శిక్షణకు వెళ్లనున్నారు. ఆయనతో పాటు కొద్దిమంది సహాయక కోచ్‌లు కూడా టెస్ట్ ప్రిపరేషన్ కోసం పయనం కానున్నారు. మిగిలిన కోచింగ్ స్టాఫ్ మాత్రం వన్డే సిరీస్ పూర్తిగా ముగిసే వరకు పరిమిత ఓవర్ల జట్టుతోనే కొనసాగనున్నారు. షెడ్యూల్ ఒత్తిడి కారణంగా మేనేజ్‌మెంట్ ఈ వినూత్న ప్రణాళికను అమలు చేయాలని భావిస్తోంది. టెస్ట్ సిరీస్ కోసం కఠిన సన్నాహాలభారత టెస్ట్ జట్టుకు తగిన సమయం దక్కాలనే ఉద్దేశంతోనే ఈ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. కివీస్ గడ్డపై సవాల్‌తో కూడిన టెస్ట్ మ్యాచ్‌లలో రాణించాలంటే ముందుగా రెడ్ బాల్ క్రికెట్‌పై పూర్తి ఏకాగ్రత అవసరం. అందుకే కెప్టెన్ గిల్ స్వయంగా ముందే తగిన ప్రాక్టీస్ కోసం డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ మొత్తం పరిణామాలు రాబోయే సిరీస్‌ను మరింత రసవత్తరంగా మారుస్తున్నాయి.

బంగారం కొనాలనుకునేవారికి అలర్ట్..



ప్రస్తుతం బంగారం, వెండి ధరలు దిగి వస్తున్నాయి. ఇటీవల భారీగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు.. ప్రస్తుతం దిగి వస్తున్నాయి. పెరుగుతున్న ముడి చమురు ధరలు, ద్రవ్యోల్బణ ఆందోళనలు బంగారం ధరలపై ఒత్తిడిని పెంచుతున్నాయి. బంగారం, వెండి ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతూనే ఉన్నాయి. ఈరోజు సెప్టెంబర్ 16న ఈ రెండు లోహాల ధరలు తగ్గాయి.మంగళవారం వీజశ ఎక్స్ఛేంజ్‌లో బంగారం, వెండి ధరలు తగ్గాయి. అక్టోబర్ 5, 2026 గడువు తేదీ గల గోల్డ్ ఫ్యూచర్స్, రూ.494 (0.33%) తగ్గి, 10 గ్రాములకు రూ.1,50,736 వద్ద ట్రేడ్ అయ్యాయి. ట్రేడింగ్ సమయంలో, బంగారం కనిష్టంగా రూ.1,50,650 మరియు గరిష్టంగా రూ.1,51,553 ను తాకింది.ఇదిలా ఉండగా, డిసెంబర్ 4, 2026 గడువు తేదీ గల సిల్వర్ ఫ్యూచర్స్, కిలోకు రూ. 2,31,202 వద్ద 0.64% లేదా రూ. 1,488 మేర తగ్గి ట్రేడవుతున్నాయి. బులియన్ మార్కెట్‌లో స్పష్టమైన అమ్మకాల ఒత్తిడి, సిల్వర్ ఇంట్రాడే శ్రేణి రూ. 2,30,816 , రూ. 2,32,546 మధ్య కొనసాగింది.తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు:ఈరోజు హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది.

విజయవాడలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది.ఇతర రాష్ట్రాల్లో..

ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,310 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,540, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,15,020 వద్ద కొనసాగుతోంది.

ముంబైలో24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది.కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,18,090 వద్ద కొనసాగుతోంది.

ఇక వెండి విషయానికొస్తే..రూ.2,44,900 వద్ద ట్రేడవుతోంది.

నిన్ను అందరూ ద్వేషిస్తారు.. కొడుకుకు వీరేంద్ర సెహ్వాగ్ షాకింగ్ సలహా



భారత క్రికెట్ దిగ్గజం వీరేంద్ర సెహ్వాగ్ తనదైన దూకుడుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారు. ఇప్పుడు ఆయన బాటలోనే ఆయన కుమారుడు ఆర్యవీర్ సెహ్వాగ్ కూడా క్రికెట్ ప్రపంచంలో అడుగుపెట్టి తన సత్తా చాటుతున్నాడు. జూనియర్ క్రికెట్ నుంచి అండర్-19 స్థాయికి ఎదిగిన ఆర్యవీర్, తాజాగా ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగిన వన్డే సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. ఈ సిరీస్‌లో మొత్తం 109 పరుగులు సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యంగా 100కు పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి తన తండ్రిని పోలిన దూకుడును ప్రదర్శించాడు.

తొలిసారిగా అంతర్జాతీయ స్థాయిలో ఆడుతున్న తన కుమారుడికి వీరేంద్ర సెహ్వాగ్ ఒక అత్యంత విలువైన సలహా ఇచ్చారట. మైదానంలో ఆడేటప్పుడు ఎలాంటి ఒత్తిడికి గురికావద్దని, కేవలం స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయాలని సూచించారు. పెద్ద పెద్ద పరుగులు చేయాలనే ఆలోచనను పక్కనపెట్టి, కేవలం తన సహజమైన ఆటను ఆస్వాది ంచాలని చెప్పినట్లు సెహ్వాగ్ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఒకవేళ నువ్వు కేవలం పరుగుల గురించే ఆలోచిస్తే ఒత్తిడి పెరిగి అనుకున్న విధంగా రాణించలేవని తన కొడుకుతో స్పష్టంగా చెప్పినట్లు ఆయన తెలిపారు. క్రికెటర్లుగా ఎదిగే క్రమంలో క్రీడాకారులు ప్రశంసలతో పాటు విమర్శలను కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని సెహ్వాగ్ తన కుమారుడికి నూరిపోశారు. "ప్రజలు నిన్ను ప్రేమిస్తారు, నీపై విమర్శలు గుప్పిస్తారు, చివరికి నిన్ను ద్వేషిస్తారు కూడా. కానీ నువ్వు వాటికి ఎలాంటి స్పందన ఇవ్వాల్సిన అవసరం లేదు" అని సెహ్వాగ్ ఆర్యవీర్‌కు హితవు పలికారు. ఇతరులు నీ గురించి ఏమనుకుంటున్నారనే దానికంటే, నీ ఆటతీరు మెరుగుపరుచుకోవడంపైనే పూర్తి దృష్టి పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఎవరికి నచ్చింది వాళ్ళు మాట్లాడనివ్వాలని, నువ్వు మాత్రం నీ ప్రాక్టీస్, ఆటపైనే శ్రద్ధ పెట్టాలని కొడుకును ప్రోత్సహించారుతండ్రి చెప్పిన మాటలను ఆర్యవీర్ సెహ్వాగ్ ఎంతో సీరియస్‌గా తీసుకుని మైదానంలో అద్భుతంగా రాణించాడని వీరేంద్ర సెహ్వాగ్ సంతోషం వ్యక్తం చేశారు. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆర్యవీర్ జట్టుకు మంచి ఆరంభాలను అందించాడు. హాఫ్ సెంచరీ చేజారినప్పటికీ చివరి మ్యాచ్‌లో 47 పరుగులతో రాణించి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. తండ్రి ఇచ్చిన మానసిక స్థైర్యం, సలహాలే తన కొడుకును మైదానంలో నిలకడగా ఆడేలా చేస్తున్నాయని సెహ్వాగ్ గర్వంగా తెలిపారు.

20 ఏళ్ల పెట్టుబడి ప్రణాళిక.. దేనికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి..?



భవిష్యత్తు కోసం పెట్టుబడులు పెట్టడం అంటే ప్రతి నెల కొంత మొత్తాన్ని సేవింగ్స్‌లోకి మళ్లించడం మాత్రమే కాదు. ఏ లక్ష్యం కోసం ఎంత డబ్బు అవసరం? ఆ డబ్బు ఎప్పుడు అవసరం? అందుకోసం ఇప్పటి నుంచి ఎంత పెట్టుబడి చేయాలి? అనే విషయాలను ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవడం చాలా ముఖ్యం. 20 ఏళ్ల వంటి దీర్ఘకాలిక ప్రణాళికలో ఈ విధానం మరింత ఉపయోగకరంగా ఉంటుంది. రాబోయే 20 ఏళ్లలో ఎదురయ్యే ప్రధాన ఆర్థిక అవసరాలను ముందుగా రాసుకోవాలి.

భారీ లక్ష్యాలకు ప్రాధాన్యత

20 ఏళ్లకు రూపొందించే పెట్టుబడి ప్రణాళికలో.. ముందుగా భారీ లక్ష్యాలకు ప్రధాన్యత ఇవ్వాలి. ఇల్లు కొనడం, పిల్లల ఉన్నత విద్య, పిల్లల వివాహం, రిటైర్మెంట్ వంటి భారీ లక్ష్యాలను ఇందులో చేర్చాలి. ప్రతి లక్ష్యానికి ఒక నిర్దిష్ట మొత్తాన్ని, దాన్ని సాధించాల్సిన తేదీని నిర్ణయించుకోవాలి.

అన్ని లక్ష్యాల కోసం ఒకే పెట్టుబడి బకెట్‌ను ఉపయోగించడం కంటే ఒక్కో లక్ష్యానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం మంచిది. సాధారణంగా ఏడాదిలోపు అవసరమయ్యే లక్ష్యాలను స్వల్పకాలికంగా, 1--8 ఏళ్ల మధ్య లక్ష్యాలను మధ్యకాలికంగా, 8 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ సమయం ఉన్న లక్ష్యాలను దీర్ఘకాలికంగా పరిగణించవచ్చు.

ద్రవ్యోల్బణాన్ని మర్చిపోవద్దు

ఈ రోజు ఒక లక్ష్యానికి అవసరమయ్యే మొత్తం, 10 లేదా 15 ఏళ్ల తర్వాత అదే మొత్తంగా ఉండకపోవచ్చు. విద్య, ఇల్లు, వైద్యం వంటి ఖర్చులు కాలక్రమంలో పెరిగే అవకాశం ఉంటుంది. అందువల్ల భవిష్యత్ లక్ష్యాన్ని లెక్కించేటప్పుడు ద్రవ్యోల్బణాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

తక్కువ కాలంలో అవసరమయ్యే డబ్బుకు స్థిరత్వం, లిక్విడిటీకి ప్రాధాన్యత ఇవ్వాలి. మరోవైపు 15--20 ఏళ్ల తర్వాత అవసరమయ్యే డబ్బుకు మార్కెట్ హెచ్చుతగ్గులను తట్టుకునేంత సమయం ఉంటుంది. కాబట్టి పెట్టుబడి ఎంపికలో లక్ష్య కాలవ్యవధి, రిస్క్ తీసుకునే సామర్థ్యం, వ్యక్తిగత పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలి. వివిధ ఆస్తి వర్గాల్లో పెట్టుబడులు విభజించడం ద్వారా రిస్క్‌ను కొంత మేర తగ్గించుకోవచ్చు, అయితే నష్టాల అవకాశాన్ని పూర్తిగా తొలగించలేం.

రిటైర్మెంట్‌కు ప్రత్యేక స్థానం

ఇల్లు, పిల్లల చదువు వంటి సమీప లక్ష్యాల మధ్య రిటైర్మెంట్ కోసం పెట్టుబడిని వాయిదా వేయకూడదు. 20 ఏళ్ల ఆర్థిక ప్రణాళికలో రిటైర్మెంట్ లక్ష్యానికి ముందుగానే స్థానం కల్పించాలి. దీర్ఘకాలిక రిటైర్మెంట్ పొదుపు కోసం కూడా ఒక ఎంపికగా పరిగణించవచ్చు.

ప్రతి ఏడాది ప్రణాళికను సమీక్షించాలి

పెట్టుబడి ఎంత రాబడి ఇచ్చిందనే దానికంటే, అది నిర్దేశించిన ఆర్థిక లక్ష్యానికి చేరువ చేస్తుందా లేదా అనేది ముఖ్యం. కనీసం ఏడాదికి ఒకసారి ప్రణాళికను సమీక్షించాలి. ఆదాయం, ఖర్చులు, కుటుంబ పరిస్థితులు లేదా ఉద్యోగంలో మార్పులు వచ్చినప్పుడు కూడా పెట్టుబడి ప్రణాళికను సవరించాలి.

ఆదాయం పెరిగినప్పుడు పెట్టుబడినీ పెంచాలి

20 ఏళ్ల ప్రణాళికను ప్రారంభించిన మొత్తంతోనే కొనసాగించాల్సిన అవసరం లేదు. ఆదాయం పెరిగే కొద్దీ పెట్టుబడిని కూడా

ఒకే మ్యాచ్‌లో 500 పరుగులు, 4 క్యాచ్‌లు, 1 వికెట్.. సచిన్ రికార్డు సమం చేసిన సౌతాఫ్రికా ఆల్‌రౌండర్



సౌతాఫ్రికా యువ ఆల్‌రౌండర్ మార్కో జాన్సెన్ ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో అద్భుతమైన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో సరికొత్త చరిత్ర సృష్టించారు. కేవలం బ్యాటింగ్, బౌలింగ్‌తోనే కాకుండా ఫీల్డింగ్‌లోనూ అదరగొట్టిన ఆయన, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న అరుదైన రికార్డును సమం చేశారు. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన మార్కో జాన్సెన్?, ప్రపంచ క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన ఐదో ఆటగాడిగా, సౌతాఫ్రికా తరఫున తొలి క్రికెటర్‌గా రికార్డులకెక్కారు.ఒక వన్డే మ్యాచ్‌లో 50కి పైగా పరుగులు సాధించడంతో పాటు, కనీసం 1 వికెట్ పడగొట్టి, సరిగ్గా 4 క్యాచ్‌లు అందుకోవడం అంత సులువైన విషయం కాదు. ఇంతకుముందు ఈ అరుదైన ఫీట్‌ను మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ 1998లో పాకిస్థాన్‌పై సాధించారు. ఆ తర్వాత యూనిస్ ఖాన్, మైకేల్ క్లార్క్, మార్నస్ లబుషేన్ వంటి దిగ్గజాలు ఈ జాబితాలో చేరారు. ఇప్పుడు తాజాగా ఆస్ట్రేలియాపై 75 పరుగులు చేసి, 1 వికెట్ తీసి, 4 క్యాచ్‌లు పట్టిన మార్కో జాన్సెన్? ఆ క్లబ్‌లో ఐదో ఆటగాడిగా తన పేరును లిఖించుకున్నారు.ఈ మ్యాచ్లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా జట్టు మ్యాథ్యూ బ్రీట్జ్‌కే అద్భుతమైన సెంచరీ (106 బంతుల్లో 106 పరుగులు) సహాయంతో నిర్ణీత ఓవర్లలో 297 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్‌లో మార్కో జాన్సెన్? సైతం అద్భుతంగా ఆడి 75 కీలక పరుగులు చేసి బ్రీట్జ్‌కేతో కలిసి ఆరో వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆస్ట్రేలియా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న ఈ జోడీ సౌతాఫ్రికా జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించడంలో ప్రధాన పాత్ర పోషించింది.298 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్ మిచెల్ మార్ష్ (60 పరుగులు), ట్రావిస్ హెడ్ (36 పరుగులు) కలిసి అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. ఒక దశలో ఆసీస్ జట్టు సులభంగా గెలిచేలా కనిపించింది. అయితే సౌతాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహారాజ్ తన మాయాజాలంతో ఆసీస్ బ్యాటర్లను కోలుకోలేని దెబ్బతీశాడు. వరుస వికెట్లు పడగొట్టి ఒత్తిడి పెంచడంతో ఆస్ట్రేలియా జట్టు కేవలం 230 పరుగులకే ఆలైట్ అయింది. దీంతో సౌతాఫ్రికా అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది.

అక్టోబర్ 1లోపు కేవైసీ పూర్తి చేయకపోతే గ్యాస్ సిలిండర్ల సరఫరా బంద్..!



ఇంట్లో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు వాడుతున్న వారికి బిగ్ అలర్ట్. గ్యాస్ కనెక్షన్లు ఉన్నవారు ఆధార్ ఈకేవైసీ పూర్తి చేసుకునేందుకు అక్టోబర్ 1 వరకు మాత్రమే గడువు ఉంది. అప్పటిలోగా ఈ ప్రక్రియ పూర్తి చేయకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందే గ్యాస్ సబ్సిడీ కట్ అయ్యే అవకాశముంది. అలాగే గ్యాస్ బుకింగ్‌లో కూడా సమస్యలు ఎదుర్కొనే అవకాశముంది. గ్యాస్ ఈకేవైసీని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. కేవైసీ పూర్తి చేయనివారికి గ్యాస్ బుక్ చేసుకోవడానికి అవకాశం ఉండదని, సిలిండర్ల సరఫరా కూడా ఆగిపోతుందనే ప్రచారం జరుగుతోంది. దీనిపై ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు క్లారిటీ ఇచ్చాయి.గ్యాస్ సిలిండర్ల సరఫరా ఆగిపోతుందా..?ఈకేవైసీ పూర్తి చేయనివారికి గ్యాస్ సిలిండర్ల సరఫరా ఆగిపోతుందనే ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు స్పష్టతిచ్చాయి. పెట్రోలియం మంత్రిత్వశాఖ నుంచి అలాంటి ఆదేశాలు ఏమీ రాలేదని చెబుతున్నాయి. ఆధార్ కేవైసీ పూర్తి చేయకపోతే గ్యాస్ సబ్సిడీ నిలిచిపోతుందని అంటున్నాయి. ప్రధానమంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం నుంచి అందే రూ.300 సబ్సిడీ నిలిచిపోతుందని హెచ్చరిస్తున్నాయి. గ్యాస్ సరఫరాలో జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు కేంద్రం ఈకేవైసీని తీసుకొచ్చింది. ఒకే వ్యక్తి రెండు కనెక్షన్లను ఉపయోగిస్తుండటం, మరణించినవారి పేర్లపై సబ్సిడీని పొందుతుండటం వంటి వాటిని అరికట్టేందుకు ఈ ప్రక్రియను తప్పనిసరి చేసింది. డొమెస్టిక్ వినియోగదారులే కాకుండా సాధారణ నాన్ సబ్సిడీ సిలిండర్లు వాడేవారు కూడా కేవైసీ పూర్తి చేయాలి.ఇక కమర్షియల్ సిలిండర్లు వాడేవారికి ఆధార్ ఈకేవైసీ అవసరం లేదు. అయితే గృహ సిలిండర్ల వినియోగదారులు గ్యాస్ కేవైసీ పూర్తి చేయడానికి గ్యాస్ ఏజెన్సీల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇంట్లోనే ఉండి ఆన్ లైన్ ద్వారా కేవైసీ పూర్తి చేయవచ్చు. ఇండేన్ గ్యాస్ వినియోగదారులు ఇండియన్ ఆయిల్ వన్, హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు హెచ్‌పీ గ్యాస్, భారత్ గ్యాస్ వినియోగదారులు భారత్ గ్యాస్ యాప్‌లను డౌన్ లోడ్ చేసుకుని కేవైసీ ప్రాసెస్ పూర్తి చేయవచ్చు. ఆధార్ ఆర్డీ యాప్ డౌన్ లోడ్ చేసుకుని ఫేస్ స్కాన్ చేయాల్సి ఉంటుంది. మొబైల్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్ ఇందుకు అవసరం. ఇక ఆఫ్ లైన్ విధానంలో గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి మీ ఆధార్ ,గ్యాస్ పాస్ బుక్ అందించి కేవైసీ ప్రక్రియ పూర్తి చేయవచ్చు. ఇక గ్యాస్ డెలివరీ చేయడానికి వచ్చే డెలివరీ బాయ్ దగ్గర ఉండే బయోమెట్రిక్ మెషీన్ ద్వారా కూడా కేవైసీ పూర్తి చేయవచ్చు. ఇలా మూడు విధాలుగా ఆధార్ కేవైసీ పూర్తి



యాక్షన్ సీన్స్‌తో దుమ్మురేపిన రష్మిక మందన్న.. మెంటలెక్కిస్తున్న మైసా టీజర్

నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. కమర్షియల్ చిత్రాలతో పాటు విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనలోని నటనను మరో కోణంలో ఆవిష్కరిస్తున్నారు. ఈ క్రమంలో ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మైసా'. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. దాదాపు షూటింగ్‌ను పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా విడుదలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్రబృందం తాజాగా టీజర్‌ను విడుదల చేసింది. ఈ టీజర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.ఏం పాటరా బాబు..! యూట్యూబ్‌ను షేక్ చేస్తున్న సాంగ్.. విన్నకొద్దీ వినాలనిపించేలా ఉందిగామైసాలో రష్మిక ఇంతకుముందెన్నడూ కనిపించని రీతిలో సరికొత్త అవతారంలో దర్శనమిచ్చారు. గిరిజన గోండు మహిళ పాత్రలో ఆమె పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకునేలా కనిపించారు. కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, యాక్షన్ సన్నివేశాల్లోనూ తనదైన శైలిలో మెప్పించనున్నట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. తన తండ్రి కోసం, తన వాళ్ల కోసం పోరాడే మహిళగా రష్మిక పాత్రను తీర్చిదిద్దినట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. కష్టకాలంలో తన ప్రజల కోసం ఆమె చేసే పోరాటమే కథలో కీలకాంశంగా ఉండబోతున్నట్లు కనిపిస్తోంది.తెలుగు సినిమా దెబ్బకు కన్నీళ్లు పెట్టుకుంటున్న నార్త్ ఆడియన్స్.. ఓటీటీలో దూసుకుపోతున్న మూవీటీజర్ ఆద్యంతం యాక్షన్ సన్నివేశాలతో నిండిపోయింది. అడవులు, గిరిజన ప్రాంతాల నేపథ్యంలో సాగే కథకు తగ్గట్టుగా విజువల్స్‌ను తెరకెక్కించిన తీరు ఆకట్టుకుంటోంది. రష్మిక పాత్రలోని మాస్ షేడ్స్, యాక్షన్ సీన్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నాయి. ఇక టీజర్‌లో జేక్స్ బిజోయ్ అందించిన నేపథ్య సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యాక్షన్ సన్నివేశాలకు తగ్గట్టుగా ఆయన అందించిన మ్యూజిక్ టీజర్‌కు మరింత ఇంపాక్ట్ తీసుకొచ్చింది. సినిమాటోగ్రఫీ, విజువల్స్ కూడా కథకు తగ్గట్టుగా కనిపిస్తున్నాయి. కొత్త తరహా యాక్షన్ థ్రిల్లర్‌గా 'మైసా' విభిన్నమైన కథాంశంతో తెరకెక్కుతున్న 'మైసా'లో ర్తోంది. కష్టకాలంలో తన ప్రజల కోసం ఆమె చేసే పోరాటమే కథలో కీలకాంశంగా ఉండబోతున్నట్లు కనిపిస్తోంది.తెలుగు సినిమా దెబ్బకు కన్నీళ్లు పెట్టుకుంటున్న నార్త్ ఆడియన్స్.. ఓటీటీలో దూసుకుపోతున్న మూవీటీజర్ ఆద్యంతం యాక్షన్ సన్నివేశాలతో నిండిపోయింది. అడవులు, గిరిజన ప్రాంతాల నేపథ్యంలో సాగే కథకు తగ్గట్టుగా విజువల్స్‌ను తెరకెక్కించిన తీరు ఆకట్టుకుంటోంది. రష్మిక పాత్రలోని మాస్ షేడ్స్, యాక్షన్ సీన్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నాయి. ఇక టీజర్‌లో జేక్స్ బిజోయ్ అందించిన నేపథ్య సంగీతరష్మిక పాత్ర ఎలా ఉండబోతుందనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. టీజర్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. రష్మిక కెరీర్‌లో మరో డిఫరెంట్ మూవీగా 'మైసా' నిలుస్తుందా? గిరిజన మహిళగా ఆమె పాత్ర ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో తెలియాలంటే నవంబర్ 27 వరకు వేచి చూడాల్సిందే.



మొదటి సారి ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకున్నటాలీవుడ్ హీరోయిన్.

హైదరాబాద్ లో గణేశుడి శోభాయాత్ర అత్యంత వైభవోపేతంగా జరుగుతోంది. వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని గణేశుడికి వీడ్కోలు పలికారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి.కాగా సామాన్య జనాలతో పాటు పలువురు సినీ ప్రముఖులు కూడా ఈ గణేషుడి శోభాయాత్రలో భాగమయ్యారు. ఈ క్రమంలోనే ప్రముఖ టాలీవుడ్ హీరోయిన్ పాయల్ రాధాకృష్ణ ఖైరతాబాద్ మహాగణేశుడిని దర్శించుకుంది. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసింది.కాగా సామాన్య జనాలతో పాటు పలువురు సినీ ప్రముఖులు కూడా ఈ గణేషుడి శోభాయాత్రలో భాగమయ్యారు. ఈ క్రమంలోనే ప్రముఖ టాలీవుడ్ హీరోయిన్ పాయల్ రాధాకృష్ణ ఖైరతాబాద్ మహాగణేశుడిని దర్శించుకుంది. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసింది. అనంతరం ఖైరతాబాద్ మహా గణేశుడి దర్శనానికి సంబంధించిన ఫొటోలని సోషల్ మీడియాలో షేర్ చేసింది పాయల్. ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించుకోవడం ఇదే మొదటిసారి అని ఈ సందర్భంగా చెప్పుకొచ్చిందీ అందాల తార.

అనంతరం ఖైరతాబాద్ మహా గణేశుడి దర్శనానికి సంబంధించిన ఫొటోలని సోషల్ మీడియాలో షేర్ చేసింది పాయల్. ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించుకోవడం ఇదే మొదటిసారి అని ఈ సందర్భంగా చెప్పుకొచ్చిందీ అందాల తార. పాయల్ రాధాకృష్ణ షేర్ చేసిన ఫొటోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో బాగా వైరలవుతున్నాయి. కాగా ఈ ఫొటోల్లో ట్రెడిషినల్ దుస్తుల్లో చాలా అందంగా కనిపించింది పాయల్. వీటిని చూసిన నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.పాయల్ రాధాకృష్ణ షేర్ చేసిన ఫొటోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో బాగా వైరలవుతున్నాయి. కాగా ఈ ఫొటోల్లో ట్రెడిషినల్ దుస్తుల్లో చాలా అందంగా కనిపించింది పాయల్. వీటిని చూసిన నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇక పాయల్ రాధాకృష్ణ విషయానికి వస్తే.. మోడల్ గా కెరీర్ ప్రారంభించిందీ అందాల తార. ఆ తర్వాత కన్నడ, తమిళం భాషల్లో కొన్ని సినిమాలు చేసింది. ఇక తెలుగులో తరగతి దాటి, అలా నిన్ను చేరి, ప్రసన్నవదనం, నీలి మేఘశ్యామ, చౌర్య పాఠం, పాపం ప్రతాప్, మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్ తదితర సినిమాల్లో నటించిందీ ముద్దుగుమ్మ.ఇక పాయల్ రాధాకృష్ణ విషయానికి వస్తే.. మోడల్ గా కెరీర్ ప్రారంభించిందీ అందాల తార. ఆ తర్వాత కన్నడ, తమిళం భాషల్లో కొన్ని సినిమాలు చేసింది. ఇక తెలుగులో తరగతి దాటి, అలా నిన్ను చేరి, ప్రసన్నవదనం, నీలి మేఘశ్యామ, చౌర్య పాఠం, పాపం ప్రతాప్, మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్ తదితర సినిమాల్లో నటించిందీ ముద్దుగుమ్మ. ప్రస్తుతం పాయల్ రాధాకృష్ణ చేతిలో పలు క్రేజీ ప్రాజెక్టులున్నాయి. కాగా ఈ ముద్దుగుమ్మ తెలుగుతో పాటు తమిళం, కన్నడ భాషల్లోనూ సినిమాలు చేస్తోంది. అలాగే వెబ్ సిరీసుల్లోనూ సత్తా చాటుతోంది.

బిగ్ బాస్ ఇంట్లో ట్విస్టుల మీద ట్విస్టులు.. అపూర్వ ఎంట్రీతో షాలినీ ముఖం మారిపోయిందే



బిగ్ బాస్ హౌస్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించడం కష్టమే. ఒకరిని ఇంట్లోకి తీసుకురావాలని కంటెస్టెంట్లు అనుకోకపోయినా.. అదే వ్యక్తిని బిగ్ బాస్ అనూహ్యంగా హౌస్‌లోకి తీసుకొస్తే పరిస్థితులు ఎలా మారతాయో తాజా ఎపిసోడ్‌లో చూస్తే అర్థమవుతుంది. ముఖ్యంగా అపూర్వ ఎంట్రీతో ఇంటి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఆ తర్వాత జరిగిన టాస్కులు, వాదనలు, కెప్టెన్సీ పోటీ.. ఇలా ఎపిసోడ్ మొత్తం ఆసక్తికరంగా సాగింది. కంటెస్టెంట్ల ఓటింగ్‌లో తక్కువ ఓట్లు రావడంతో అపూర్వ ఇంట్లోకి రాకపోవచ్చని అనుకున్న సమయంలో బిగ్ బాస్ ఊహించని ట్విస్ట్ ఇచ్చాడు. మీ అందరికీ టెన్షన్ ఇవ్వడానికే అపూర్వను తీసుకొస్తున్నాను అంటూ ఆమెను హౌస్‌లోకి పంపించాడు. అపూర్వ ఇంట్లోకి వచ్చిన వెంటనే ముఖేష్, రోహిత్‌తో డ్యాన్స్ చేయించాడు. రోహిత్, అపూర్వ కలిసి స్టెప్పులు వేస్తుండగా షాలినీ కిచెన్ నుంచి వారిని గమనించింది. మరోవైపు శ్రీష్టి, షాలినీ ఇద్దరూ సుధీర్ గురించి డిస్కషన్ పెట్టారు.ఇదిలా ఉంటే అపూర్వ సెలబ్రిటీ గ్యాంగ్‌తో కలిసి భోజనం చేయగా.. మరోవైపు అగ్ని పరీక్ష టీమ్ సభ్యులు కూడా కలిసి కూర్చుని తింటూ కనిపించారు. అపూర్వకు, నీకు ఏదో సమస్య ఉన్నట్టుగా ఇంట్లో కొందరు మాట్లాడుకుంటున్నారని రోహిత్.. షాలినీతో మాట్లాడాడు. తాను అపూర్వతో మాట్లాడేందుకు ప్రయత్నించినా ఆమె రియాక్ట్ అవ్వలేదని షాలినీ చెప్పింది. ముఖేష్ అయితే అపూర్వ ఇంట్లోకి రావొద్దంటూ కెమెరాల ముందే మాట్లాడాడని ఆమె గుర్తు చేసింది. అయితే ఇప్పుడు ఆమె ఇంట్లోకి వచ్చిన తర్వాత అతని ప్రవర్తన మరోలా ఉందని చెప్పింది. అదే సమయంలో త్రిగుణ్ కూడా అక్కడికి వచ్చి.. అసలు షాలినీ, అపూర్వ మధ్య ఏమైనా సమస్య ఉందా అని అడిగాడు. తనకు ఎలాంటి సమస్య లేదని షాలినీ స్పష్టం చేసింది.మరోవైపు నరేష్ నిద్రపోవడాన్ని బిగ్ బాస్ గమనించాడు. దీంతో అతడికి పనిష్మెంట్ విధించారు. ఈ శిక్షలో భాగంగా ఝాన్సీ చెప్పడంతో గుంజీలు తీశాడు నరేష్. ఇక హౌస్‌లో మరో ఆసక్తికరమైన పోటీ జరిగింది. మిథిలేష్, రామకృష్ణలకు సమానమైన ఓట్లు రావడంతో.. ఇద్దరిలో ఎవరు ఇంట్లోకి అడుగుపెట్టాలో నిర్ణయించేందుకు బిగ్ బాస్ టాస్క్ ఇచ్చాడు. ఇద్దరికీ టైర్లకు సంబంధించిన టాస్క్



అప్పట్లో కుర్రాళ్ల డ్రీమ్ గర్ల్.. సంఘవి ఇప్పుడు ఎలా ఉన్నారో చూశారా.?

90వ దశకం తెలుగు సినిమా ప్రేక్షకులకు ఎన్నో అందమైన జ్ఞాపకాలను మిగిల్చింది. అప్పట్లో హీరోలతో పాటు హీరోయిన్లకూ మంచి ప్రాధాన్యం ఉండేది. సౌందర్య, రమ్యకృష్ణ, రంభ, సంఘవి వంటి కథానాయికలు తమ అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా అప్పటి యువతలో సంఘవికి ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. కర్ణాటకలోని మైసూరుకు చెందిన సంఘవి అసలు పేరు కావ్య రమేష్. 1993లో సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన ఆమె.. దక్షిణాది భాషల్లో వరుస సినిమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నారు.దాదాపు 15 ఏళ్ల కెరీర్‌లో 80కి పైగా సినిమాల్లో నటించిన సంఘవి.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రేక్షకులను అలరించారు. అందులో తెలుగులోనే 38 సినిమాలు ఉన్నట్లు పలు సినీ డేటాబేస్‌లు పేర్కొంటున్నాయి. 1993లో 'కొక్కరకో' అనే తెలుగు సినిమాతో సంఘవి టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. అదే ఏడాది తమిళంలో 'అమరావతి' సినిమాలో అజిత్ కుమార్ సరసన నటించే అవకాశం దక్కింది. 'అమరావతి' అజిత్ హీరోగా నటించిన తొలి చిత్రాల్లో ఒకటిగా నిలిచింది.దాదాపు 15 ఏళ్ల కెరీర్‌లో 80కి పైగా సినిమాల్లో నటించిన సంఘవి.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రేక్షకులను అలరించారు. అందులో తెలుగులోనే 38 సినిమాలు ఉన్నట్లు పలు సినీ డేటాబేస్‌లు పేర్కొంటున్నాయి. 1993లో 'కొక్కరకో' అనే తెలుగు సినిమాతో సంఘవి టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. అదే ఏడాది తమిళంలో 'అమరావతి' సినిమాలో అజిత్ కుమార్ సరసన నటించే అవకాశం దక్కింది. 'అమరావతి' అజిత్ హీరోగా నటించిన తొలి చిత్రాల్లో ఒకటిగా నిలిచింది.ఆ తర్వాత విజయ్ సరసన 'రసిగన్'లో నటించడంతో తమిళ ప్రేక్షకుల్లోనూ సంఘవికి మంచి గుర్తింపు వచ్చింది. అక్కడి నుంచి తమిళంతో పాటు కన్నడ, మలయాళ సినిమాల్లోనూ అవకాశాలు అందుకుంటూ దక్షిణాది హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు సంఘవి. 1995లో శ్రీకాంత్ హీరోగా వచ్చిన తాజ్‌మహల్ సంఘవి కెరీర్‌లో కీలకమైన మలుపుగా నిలిచింది. ముప్పలనేని శివ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సంఘవి ముఖ్యమైన పాత్రలో కనిపించారు. ఈ సినిమా విజయంతో తెలుగులో ఆమెకు వరుస అవకాశాలు రావడం మొదలైంది. ఆ తర్వాత విజయ్ సరసన 'రసిగన్'లో నటించడంతో తమిళ ప్రేక్షకుల్లోనూ సంఘవికి మంచి గుర్తింపు వచ్చింది. అక్కడి నుంచి తమిళంతో పాటు కన్నడ, మలయాళ సినిమాల్లోనూ అవకాశాలు అందుకుంటూ దక్షిణాది హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు సంఘవి. 1995లో శ్రీకాంత్ హీరోగా వచ్చిన తాజ్‌మహల్ సంఘవి కెరీర్‌లో కీలకమైన మలుపుగా నిలిచింది. ముప్పలనేని శివ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సంఘవి ముఖ్యమైన పాత్రలో కనిపించారు. ఈ సినిమా విజయంతో తెలుగులో ఆమెకు వరుస అవకాశాలు రావడం మొదలైంది. ఆ తర్వాత నాయుడుగారి కుటుంబం, సరదా బుల్లోడు, ప్రియమైన శ్రీవారు, అబ్బాయిగారి పెళ్లి, పట్టుకోండి చూద్దాం వంటి సినిమాల్లో నటిస్తూ టాలీవుడ్‌లో బిజీ హీరోయిన్‌గా మారిపోయారు.

'ది ప్యారడైజ్' సినిమాకు నెగెటివ్ రివ్యూలు



'దసరా' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత హీరో నాని, డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్ లో వచ్చిన రెండో సినిమా 'ది ప్యారడైజ్'. పీరియాడికల్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో కయాదు లోహర్ కథానాయిక. కలెక్షన్ కింగ్ మోహన్ బాబు, సంపూర్ణేష్ బాబు, రాఘవ్ జుయేల్, సోనాలి కులకర్ణి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. గురువారం (సెప్టెంబర్ 24) ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాకు భారీ కలెక్షన్లు వచ్చాయి. మొదటి రోజే రూ. 88 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. అయితే ది ప్యారడైజ్ సినిమాకు చాలా మంది నెగెటివ్ రివ్యూలు ఇచ్చారు. సోషల్ మీడియాలోనూ ఈ చిత్రంపై ట్రోల్స్ వస్తున్నాయి. ఇప్పుడు వీటిపై హీరో నాని స్వయంగా స్పందించాడు. ది ప్యారడైజ్ సినిమాపై వస్తోన్న ట్రోల్స్ నెగిటివిటీ గురించి సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాడు.'ది ప్యారడైజ్'సినిమా పై మీ అభిప్రాయాలు, స్పందన అన్నింటినీ చూశా. మీరు చూపించిన ప్రేమతో పాటు, సరదా ట్రోల్స్‌ను కూడా స్వీకరిస్తున్నా. దీనిని తమ సినిమాగా ప్రేక్షకులు స్వీకరించిన తీరు నా హృదయానికి హత్తుకుంది. అదే సమయంలో సినీ విమర్శకులు, రివ్యూవర్లు ఎత్తి చూపిన పొరపాట్లు, లోటుపాట్లను పరిగణనలోకి తీసుకుంటాను. మీ అందరికీ కృతజ్ఞతలు. మీకు ప్రత్యేకమైన అనుభూతిని అందించాలనే ఉద్దేశంతో రక్తం, చెమట చిందించి ది ప్యారడైజ్ సినిమాను తీర్చిదిద్దాం. మీరు దీన్ని సంబరంగా చేసుకోవచ్చు. విమర్శించవచ్చు. సినిమాపై మీరు

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.